నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం, డిసెంబరు 29 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# ఈ మద్యం బ్రాండ్‌లదే హవా

## రూ.99 మద్యం వైపు మందు బాబుల చూపు

- జోరుగా పెరిగిన అమ్మకాలు
- తగ్గుతున్న ప్రభుత్వ ఆదాయం

జిల్లాలో మద్యం అమ్మకాలు గత వారం నుంచి జోరందుకున్నాయి. రూ. 99 కే మద్యం అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో మందుబాబులు చుక్కేయకుండా నే కిక్కేన విధంగా మాట్లాడుతున్నారు. విశేషమేమిటంటే మద్యం అమ్మకాలు పెరిగినట్లుగా ఆదాయం మాత్రం పెరగడం లేదని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు రూ. 99 కే మద్యం ఇస్తామని చెప్పడంతో వీటి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మందుబాబులు ఈ బ్రాండ్ పైనే సగం మోజు పడిపోతున్నారు. రోజు మొత్తం మీద ఈ తరహా బ్రాండ్లు 25 శాతం అధికంగా అమ్ముడుపోతున్నట్లు మద్యం షాపుల యాజమాన్యం చెబుతోంది. ప్రతి నెల రూ.99 ధరగల మద్యం బ్రాండ్లు దాదాపు 3.5 లక్షల కేసులు జిల్లాలో విక్రయాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది ఈ తరహా బ్రాండ్లు ఎక్కువగా అమ్మకాలు సాగే అవకాశం ఉంది..



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో కొత్త ఏడాది వేళ మద్యం అమ్మకాలు భారీగా ఊపందుకున్నాయి. కూటమి ప్రభుత్వం కొత్త ఎక్సైజ్ విధానంతో అన్ని బ్రాండ్ల మద్యం అందుబాటులోకి వచ్చింది. రికార్డు స్థాయిలో అమ్మకాలు కొనసాగుతున్నాయి. అయితే, ప్రభుత్వం రూ 99 కే మద్యం అందిస్తామని చెప్పటంతో.. ఇప్పుడు ఈ బ్రాండ్ల దే హవా కొనసాగుతోంది. 25 శాతం అమ్మకాలు ఈ బ్రాండ్ల నుంచే ఉన్నాయి. కాగా, ఈ స్థాయిలో అమ్మకాలు ఉన్నా.. ప్రభుత్వ ఆదాయం మాత్రం తగ్గుతోంది.





### ఆ బ్రాండ్లే కావాలి

ఏపీలో మద్యం అమ్మకాల్లో రూ 99 మద్యానికి డిమాండ్ పెరుగుతోంది. మద్యం అమ్మకాల్లో సగటున ఈ మద్యం అమ్మకాలు 25 శాతం మేర ఉంటున్నాయి. కూటమి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ 99 కే మద్యం అందుబాటులోకి తీసుకొచ్చారు. ఏపీలో ఈ మద్యానికి వస్తున్న డిమాండ్ తో ఇతర లిక్కర్ కంపెనీలు సైతం ఇదే రకం మద్యం తయారీకి సిద్దం అవుతు న్నాయి. ఈ బ్రాండ్ల మద్యం అమ్మకాలు పెరగటంతో ప్రభుత్వానికి వచ్చే రెవిన్యూ తగ్గుతున్నట్లు ఎక్సైజ్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అదే సమయంలో మిగతా 3లో

## జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా

# చర్యలు తీసుకోవాలి

- గుంటూరు జిల్లా కలెక్టర్ ఆదేశం
- కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ
- జిల్లాలో రహదారుల భద్రత సమావేశం



**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జాతీయ రహదారులపై జరిగిన ప్రమాదాల్లో గాయపడిన వారికి గోల్డెన్ అవర్ లోనే సమీప ప్రైవేట్ ఆసుపత్రిలోనూ కేంద్ర ప్రభుత్వ బీమా పథకం ద్వారా రూ. 30,000 వరకు నగదు రహిత వైద్యసేవలు తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ మిగతా 3లో

## పారదర్శకంగా పోలీసు కానిస్టేబుల్

# దేహదారుఢ్య పరీక్షలు

- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడి
- సమయానికి హాజరు కావాలి ఒరిజినల్ సర్టిఫికెట్లు తేవాలి
- దళారులను నమ్మి మోసపోవద్దని ఎస్ పి హెచ్చరిక
- దేహ దారుద్య పరీక్షలకు సంబంధించి పోలీస్ అధికారులకు ఆదేశాలు




**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు ఆదేశాల మేరకు, బోర్డు నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఫిజికల్ మేజర్మెంట్ పరీక్ష,, ఫిజికల్ ఎఫిషియన్సి పరీక్షలను ఈనెల 30వ తేదీ జనవరి 22వ తేదీ వరకు గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తామని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు . ఇందుకోసం గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన శనివారం చెప్పారు ఇందుకు సంబంధించిన అనేక విషయాలను ఎస్పీ వెల్లడించారు అభ్యర్థులు వారికి కేటాయించిన నిర్ణీత సమయంలో మాత్రమే అనగా ఉదయం 5 గంటల నుండి 10 గంటల లోపు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు చేరుకోవాలని చెప్పారు. గుంటూరు జిల్లాలో మొత్తం 9084 మంది అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలకు అర్హత సాధించగా వారిలో 7483 మంది పురుషులు, 1601 మంది మిగతా 3లో

# ఎస్సీ కుల జాబితా పరిశీలన

**క్రోసూరు, మేజర్ న్యూస్:**




మండలంలోని క్రోసూరు సచివాలయం 1. లో సోషల్ వెల్ఫేర్ వద్ద నుండి క్యాస్ట్ ఆడిట్ 2024 -25 కు సంబంధించి జాబితాను తీసుకున్నారు. కాగా పలు పేర్లు మాదిగ క్రిస్టియన్ అని ఉన్నవి, క్రిస్టియన్ మాదిగ అంటే బిసి సి అని అర్థమని ఎస్సీలు కాదని ఎమ్మార్పీఎస్ నాయకులు నందిగం దేవదాస్, గార్లపాటి దాసు అన్నారు. జాబితాని సరి చేయాలని అధికారులను కోరారు. తప్పకుండా జాబితాను పరిశీలించి మాదిగ క్రిస్టియన్ అని ఉంటే వెంటనే సరి చేసుకోవాలని ఎమ్మార్పీఎస్ క్రోసూరు మండల అధ్యక్షులు కొడవటి కృపారావు మాదిగ కోరారు.

# జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలలో క్రోసూరు విద్యార్థుల సత్తా

**క్రోసూరు, మేజర్ న్యూస్ :**





జమ్ము, కాశ్మీర్ లో నిర్వహించిన సబ్ జూనియర్ లెవల్ సాఫ్ట్ బాల్ చాంపియన్ షిప్ లో క్రోసూరు సెయింట్ ఆన్స్ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన తనూజ మరియు చందన ద్వితీయ స్థానం సాధించారు. ఈ పోటీలలో గెలుపొందినవారిని, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ రవి నాయుడు, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ బాల్ సి.ఈ.ఓ.వెంకటేశ్వర్లు, సెక్రటరీ నాగేంద్ర, ట్రెజరర్ నరసింహ రెడ్డి పాల్గొని క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.ద్వితీయ స్థానం సాధించిన సదరు విద్యార్థులకు రజిత పతకం, షీల్డ్ తో సత్కరించారు. 1,25,000ల నగదు ను త్వరలో ప్రభుత్వం అందచేస్తామన్నారని చెప్పారు . అదేవిధంగా ఈ పోటీలలో 13 జిల్లాల సెక్రటరీలు, 32 మంది క్రీడాకారులు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,విజయవాడ సన్మాన సభలో పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

## సుదర్శన్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కట్టాలి



**క్రోసూరు, మేజర్ న్యూస్**

సుదర్శన్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కట్టాలని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గార్లపాటి దాసు. వట్టేపు మరియు దాసు. సభావత్తు రవి నాయక్. బంక శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం గార్లపాటి దాసు గృహములో విలేకరులతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా గాలివీడు లో దళిత కులానికి చెందిన ఎంపీడీవో జోహార్ బాబు పై కులం పేరుతో దూషించి దాడి చేసిన సుదర్శన రెడ్డి గతములు కూడా అధికారులపై దాడులు చేయటం సుదర్శన్ రెడ్డికి కొత్త కాదని అతనిని అరెస్టు చేయడమే కాకుండా అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినముగా శిక్షించాలని కోరారు. అంతేకాకుండా రాష్ట్రంలో దళిత మరియు గిరిజన ఉద్యోగస్తులను వేధిస్తున్న అధికారులకు కూడా సుదర్శన రెడ్డి అరెస్ట్ ఒక హెచ్చరికగా ఉండాలన్నారు.

# నేడు దొడ్లేరులో నియోజకవర్గ మెగా జాబ్ మేళా

**క్రోసూరు, మేజర్ న్యూస్ :**

మండలంలోని దొడ్లేరు గ్రామశివారునున్న కల్యాణ మండపంలో నేడు ఉదయం 9గం.ల నుండి మెగా జాబ్ మేళా నిర్వహించ బడుతుందని మండల టీడీపీ అధ్యక్షులు గుడిపాడు భాషా తెలిపారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెదకూరపాడు నియోజక వర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పెదకూరపాడు నియోజక వర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా అయన కోరారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

**గుంటూరు, మేజర్ న్యూస్**

గుంటూరు నారాయణ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న హర్షిల్ కిరణ్ తీసిన చాయ చిత్రాలతో చేసిన 2025 క్యాలెండర్ ను గుంటూరు కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి గారు ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా హర్షిల్ తీసిన పలు పక్షులు అటవీ జంతువుల చాయ చిత్రాలను పరిశీలించి అభినందించారు.. హర్షిల్ కిరణ్ కు జాతీయ స్థాయిలో వచ్చిన బంగారు పతకాలు వేసి సత్కరించారు... ఈ కార్యక్రమంలో హర్షిల్ కిరణ్ తండ్రి నెల్లూరు లో రిజిస్ట్రేషన్ శాఖలో డి ఐ జి గా పనిచేస్తున్న కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధాల బ్రహ్మనాయుడుకి ఆస్కార్ ఇవ్వచ్చు : మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ, మేజర్ న్యూస్:**




అబద్ధాలు, అరాచకాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండే బొల్లా బ్రహ్మనాయుడికి వాస్తవాలు కనిపించకపోవడంలో వింతేమీ లేదని ఎద్దేవా చేశారు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ వినుకొండ సీనియర్ నాయకుడు మక్కెన మల్లికార్జునరావు. విద్యుత్ ఛార్జీలు పెంచింది, భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు, రౌడీయిజం చేసిందెవరో నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసని మండిపడ్డారు. విద్యుత్ ఛార్జీల పెంపు పేరిట మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రెస్‌మీట్‌కు కౌంటర్‌గా శనివారం వినుకొండలో మక్కెన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాళ్లు చెబుతున్నట్లు వినుకొండలో శాంతిభద్రతలు లేకుంటే బొల్లా వినుకొండ అడుగుపెట్టగలిగే వారా? నిరసన దీక్షలు చేసుకోగలిగేవారా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపిన విషయం మరిచిపోతే ఎలా అని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ఛార్జీల పెంపుపైనా అప్పుడే నిర్ణయం తీసుకుని ఎన్నికల కారణంగా వాయిదా వేసి ఓడిపోయాక ధర్నాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. పైగా ఎన్నికలైన ఆర్నెల్లకే బొల్లాకు వినుకొండ గుర్తుకు రావడాన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. పింఛన్లు పెంచింది, గుంతలు పూడ్చుతున్నది, పోలవరం, అమరావతి తిరిగి ప్రారంభమైనది బొల్లా కంటికి కనిపించడం లేదా అని చురకలు వేశారు. త్వరలోనే టిడ్కో ఇళ్లు కూడా పూర్తిచేసి పేదలకు ఇవ్వబోతున్నామన్నారు. బొల్లా హయాంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద తెలుగుదేశం కార్యకర్తల తలకాయలు పగులకొట్టారని, నాటి గాయాల మచ్చలు ఇప్పటికీ పోలేదన్నారు. బొల్లా స్థిరాస్తి వ్యాపారం చేశారో లేదో, కొన్న భూములకు ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లు వేసుకున్నారో లేదా నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జగనన్న కాలనీ పేరిట దోచుకున్నారని, ప్రభుత్వం ద్వారా స్థిరాస్తి వ్యాపారం చేసిన ఏకైక ఎమ్మెల్యే బొల్లానే అని మండిపడ్డారు. బొల్లా వెనకుండి కొండకు న్యాయవాదులు ఈరోజుకీ కబ్జాలు చేస్తూ కేసులు పెట్టిస్తూ డబ్బులు పోగు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో బొల్లాకు వల్లభ డెయిరీ, స్థిరాస్తి వ్యాపారాలు ఉన్నాయని, వాటి జోలికి ఎవరైనా వెళ్లారా అని ప్రశ్నించారు. రాయితీలు తీసుకుంటూ చక్కగా వ్యాపారాలు చేసుకుంటునే మళ్లీపై ప్రభుత్వం, చీఫ్ విప్ జీవీపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వ్యాపారాలు మరోచోటకు తరలించు కోవడానికే నిందలు మోపుతున్నారని, వాటిని ఖండిస్తున్నామని తెలిపారు. ఏ అధికారులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వచ్చి దాడి చేశారో బొల్లా చెప్పాలన్నారు. రౌడీషీటర్లు, రౌడీలకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ అధికారులను కొట్టిన వారిని ప్రేరేపిస్తూ ఉంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బొల్లా నటనకు ఆస్కార్ ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అబద్ధాలు మానుకోవాలని అబద్ధాలు బ్రహ్మనాయుడిని కోరుతున్నామన్నారు మక్కెన మల్లికార్జునరావు.

# జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు 1033 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేస్తే జాతీయ రహదారుల అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన సహాయ చర్యలు చేపడతారని వాహనదారులకు అవగాహన కలిగేలా పూర్తిస్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ పోలీసులు గుర్తించిన ముఖ్య కూడళ్ళ వద్ద పూర్తి స్థాయిలో ట్రాఫిక్ సిగ్నల్స్ , బారికేట్ లు , వేగ నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి జీబ్రా మార్కులు, మార్కింగ్ లు, సైన్ బోర్డులు ఏర్పాటుకు నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయితీరాజ్, మున్సిపాల్టీ రహదారులపై గుంతలను తక్షణమే పూడ్చటంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో రహదారుల విస్తరణకు చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారిపై వాహనాదారులకు ఇబ్బందులు లేకుండా వ్యర్థాలు తరలించే వాహనాలపై పూర్తి స్థాయిలో పట్టాలతో కవర్ చేయాలన్నారు. జాతీయ రహదారుల పక్కన వ్యర్థాలు డంపింగ్ చేయకుండా సంబంధిత స్థానిక సంస్థల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

మోటారు సైకిళ్ళు, ఆటోలు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు మీదే ప్రయాణించేలా రవాణా, పోలీస్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. నగరంలోని వ్యాణిజ్య భవనాలు వద్ద వినియోగదారుల వాహనాలు పార్కింగ్ నిర్దేశించిన సెల్లార్ లోనే నిలుపుదల చేసేలా మున్సిపల్, ట్రాఫిక్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రహదారులపై వాహనాలు పార్కింగ్ చేస్తే కేసులు నమోదు చేయాలన్నారు. ప్రైవేటు ట్రావెల్స్ వాహనాల డ్రైవర్లు మద్యం సేవించి విధులు నిర్వహిస్తే సంబంధిత వాహన యజమానిపై చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి ప్రమాదాలు జరిగితే సంబంధిత శాఖలు సంయుక్తంగా తనిఖీలు చేసి ప్రమాద కారణాలు, నివారణ పై పూర్తి స్థాయిలో నివేదికలు ఐ రాడ్ యాప్ లో నమోదు చేయాలన్నారు. జాతీయరహదారిపై వర్షం నీరు నిలిపే ప్రాంతాల్లోను, బ్లాక్ స్పాట్ ప్రాంతాలు వద్ద, పెదకాకాని వద్ద అప్రోచ్ నిర్మాణం పనులు వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలపై నిర్దేశించిన సమయంలోనే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ జిల్లాలో రహదారుల ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, రహదారి ప్రమాదాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులకు అవసరమైన పరికరాలను నగరపాలక సంస్థ నుంచి అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. జిల్లా పరిధిలోని జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై వాహనదారులు రహదారి భద్రత నిబంధనలు పాటించేలా నిరంతరం పర్యవేక్షించటానికి, ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే స్పందించి సహాయం అందించేందుకు 24 గంటలు పనిచేసేలా ప్రత్యేక బృందాలను నియమించటం జరిగిందన్నారు. సురక్షిత ప్రయాణానికి రహదారి భద్రత నిబంధనలు పాటించాలని వాహనదారులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ రద్దీ నివారణకు పోలీస్ శాఖ సూచన మేరకు ప్రధాన కూడళ్ల వద్ద అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధాన రహదారులపై వీధి వ్యాపారుల వలన ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రత్యేకంగా వెండర్ జోన్స్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నార

ఈ సమావేశంలో డిటిసి కే.సీతారామిరెడ్డి , యంటీయంసీ కమిషనర్ ఆలీమ్ బాష , జాతీయ రహదారులు పీడీ టి. పార్వతీశం , సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూదనరావు, డియం అండ్ హెచ్ ఓ డా. కే.విజయలక్ష్మీ , ఏపిఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రవికాంత్, గుంటూరు ఆర్టీవో ప్రసాదు, తెనాలి ఆర్టీవో శ్రీహరి, డా. ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డా. విజయ ప్రకాష్, నగరపాలక సంస్థ ఎస్.ఇ కే. నాగమల్లేశ్వర రావు ఆర్ అండ్ బి ఈఈ విశ్వనాథరెడ్డి, 108 జిల్లా కోఆర్డినేటర్ నాగదీప్, ట్రాఫిక్ సిఐ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ మద్యం బ్రాండ్లదే హవా..!

(మొదటి పేజీ తరువాయి)

షాపుల లైసెన్సీల ఆదాయమూ తగ్గుతోంది. కానీ, వినియోగదారుల నుంచి వస్తున్న డిమాండ్ మేరకు అమ్మకాలు సాగుతున్నాయి.

**అనూహ్య డిమాండ్**

రూ 99 మద్యంకు వినియోగదారుల నుంచి భారీగా డిమాండ్ ఉన్నట్లు మద్యం వ్యాపారులు చెబు తున్నారు. ప్రతీ నెలా రూ 99 మద్యం సగటున 30 లక్షల కేసుల వరకు అమ్మకాలు సాగుతున్న ట్లు తెలుస్తోంది. కొత్త ఎక్సైజ్ పాలసీ అమల్లోకి వచ్చిన సమయం నుంచి ప్రతీ నెలా వీటి అమ్మకా లు క్రమేణా పెరుగుతున్నాయి. నెల మొత్తం రాష్ట్రంలో అమ్మే 30 లక్షల కేసుల్లో 99 బ్రాండ్ల మద్యమే దాదాపుగా 8 లక్షలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. గతంలో చీప్ లిక్కర్ ఉన్నా అమ్మకాలు ఈ స్థాయిలో ఎప్పుడూ కనిపించలేదని అధికారులు వెల్లడించారు.

**ప్రభుత్వ ఖజానా పై**

దీంతో, రానున్న రోజుల్లో ఈ 99 మద్యం అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పుడు మరిన్ని మద్యం కంపెనీలు సైతం రూ 99 కే మద్యం అందించే లా కసరత్తు చేస్తున్నాయి. కానీ, ఈ అమ్మకాలతో ప్రభుత్వ ఆదాయం తగ్గుతోంది. రూ.200 ధర ఉన్న సీసా అమ్మినప్పుడు ప్రభుత్వానికి రూ.170 ఆదాయం వస్తే.. రూ.99 సీసా అయితే అందు లో సగమే వస్తుంది. వ్యాపారుల నుంచి రూ 99 బ్రాండ్లు కావాలని ఎక్సైజ్ శాఖపై ఒత్తిడి పెరుగుతోంది. కానీ, రూ 99 కే మద్యం అందిస్తామనే హామీ మేరకు ప్రస్తుతం ఆదాయం తగ్గుతు న్నా పెరుగుతున్నఅమ్మకాలతో తగ్గుతున్న ఆదాయం భర్తీ చేసుకునే ఆలోచనలో ఎక్సైజ్ శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# పారదర్శకంగా పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

స్త్రీలు ఉన్నట్లు చెప్పారు. పోలీసు రిక్రూట్మెంట్ కి సంబంధించి విధి నిర్వహణలో పాల్గొనున్న పోలీసు అధికారులు, సిబ్బందితో విధి విధానాలు, పాటించవలసిన నియమాలు, జాగ్రత్తలు, బందోబస్తు తదితర అంశాలపై ఎస్పీ సమీక్షించారు.అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రణాళికా బద్ధంగా దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించేలా దిశానిర్దేశం చేశారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మొదలు, బయోమెట్రిక్ ఆథెంటికేషన్, ఫిజికల్ మెజర్మెంట్ పరీక్షలు(ఛాతీ, ఎత్తు), ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు(1600 మీటర్లు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ ), వెరిఫికేషన్ - 2 (స్పెషల్ బెన్సిట్స్ %ఽ% లోకల్ స్టేటస్), రిజల్ట్ కౌంటర్ వరకు ప్రతి స్థాయిలో సమగ్రంగా విధులు నిర్వర్తించేలా పోలీస్ అధికారులు సిబ్బందికి స్పష్టంగా వివరించారు. దేహ దారుఢ్య పరీక్షలకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నట్లు, పరీక్షలు నిర్వహించే ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు, వైద్యపరమైన అంశాలలో పటిష్టమైనటు వంటి చర్యలు తీసుకున్నట్లు, అంబులెన్స్ ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు

పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు మైదానంలోకి ప్రవేశించినది మొదలుకుని, వారు దేహదారుఢ్య పరీక్షలు ముగించుకుని మైదానం నుండి తిరిగి వెళ్ళే వరకూ వారికి అర్థమయ్యే రీతిలో ప్రతి పరీక్ష ఘట్టాన్ని సూచించే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**దేహదారుఢ్య పరీక్షలకు వచ్చే అభ్యర్థులకు సూచనలు :**

దేహదారుఢ్య పరీక్షలకు వచ్చే అభ్యర్థులు తమతో పాటుగా తీసుకురావాల్సిన ఒరిజినల్ ధ్రువపత్రాల విషయాన్ని కూడా వెల్లడించారు. ఒరిజినల్ సర్టిఫికెట్ లతో పాటు ఒక సెట్ అటెస్టెడ్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా సమర్పించాలని చెప్పారు.

ఒరిజినల్ సర్టిఫికెట్ లు సమర్పించని యెడల వారి అభ్యర్థిత్వం తిరస్కరిస్తాము స్పష్టం చేశారు. ఇందుకోసం ఎలాంటి సమయాన్ని ఇవ్వమని తేల్చి చెప్పారు.

- అభ్యర్థుల ఎస్ ఎస్ సి , ఇంటెర్మీడియట్ ఒరిజినల్ మార్క్స్ లిస్ట్ తీసుకురావాలి.
- డిగ్రీ మార్క్స్ లిస్ట్, ప్రొవిజినల్ లేదా ఒరిజినల్ డిగ్రీ సెర్టిఫికేట్. తప్పనిసరిగా తేవాలి.
- ఇటీవల తీసుకున్న కుల ధృవీకరణ పత్రం. కమ్యునిటీ సర్టిఫికేట్(6 నెలలలోపు తీసుకుని ఉండాలి). తీసుకురావాలి
- బిసి అభ్యర్థులు క్రిమి లేయర్ సెర్టిఫికేట్లను తప్పకుండ తీసుకుని రావాలి(నోటిఫికేషన్ విడుదల తేదీ తరువాత మాత్రమే తీసుకోవాలి).
- 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్స్ తేవాలి
- ఒరిజినల్ ఎన్ సి సి, ఆర్మీ , నేవీ , ఎయిర్ ఫోర్స్ సెర్టిఫికేట్ లు ఏ,బి,సి సర్టిఫికేట్స్. సర్వీస్ సర్టిఫికేట్లు. తెచ్చి అధికారులకు ఇవ్వాలి.
- ఒరిజినల్ ట్రైబ్ సర్టిఫికేట్లు/ ఏజెన్సీ ఏరియా సర్టిఫికేట్.. తీసుకురావాలి
- తీవ్రవాదులు/సంఘ విద్రోహుల దాడిలో చనిపోయిన పోలీస్ సిబ్బంది పిల్లలకు సంబంధించిన సర్టిఫికేట్. పరీక్షించే సమయంలో తేవాలి.
- చిల్డ్రన్ ఆఫ్ పోలీస్ పర్సనల్ సర్టిఫికేట్ (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ర్యాంక్ లోపు అధికారుల పిల్లలకు మాత్రమే). తప్పనిసరిగా అవసరం.
- ఎక్స్ సర్విస్ మెన్ సర్టిఫికేట్(సర్విస్ బుక్ తో పాటు), మెరిటోరియస్ స్పోర్ట్స్ సర్టిఫికేట్.
- కాల్ లెటర్ లో తెలిపిన స్కోరు కార్డ్ (ఒరిజినల్ రిజల్ట్).
- స్టేజ్-1 అప్లికేషన్ మరియు స్టేజ్-II అప్లికేషన్ లను తప్పనిసరిగా తీసుకొని రావాలి.

దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్య అభ్యర్థులు వారి వివరాలు వెరిఫికేషన్ సమయంలో అధికారులకు తెలియపరచాలి.

కాల్ లెటర్ లో తెలిపిన తేదీ, సమయానికి మాత్రమే అభ్యర్థులు పరీక్షలకు కావాలని ఎస్పి సతీష్ కుమార్. స్పష్టం చేశారు. నిర్ణీత సమయానికి అభ్యర్థి హాజరు కాని యెడల అభ్యర్థులు మైదానంలోకి అనుమతించేది లేదన్నారు.అభ్యర్థి ఒక్కరికి మాత్రమే మైదానంలోకి అనుమతి. స్నేహితులు, బంధువులు కుటుంబ సభ్యులకు అనుమతి లేదని స్పష్టం చేశారు..అభ్యర్థులు దళారులను నమ్మి మోసపోవద్దు. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని, డబ్బులు ఇవ్వమని ప్రచారం చేసే వారి యొక్క సమాచారాన్ని డయల్ 112 లేదా స్థానిక పోలీసు లకు తెలియజేస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ పి హెచ్చరించారు.. వివరాలు చెబితే వారి పేర్లు బయటకు పొక్కకుండా రహస్యంగా ఉంచుతామన్నారు.

## దేశ ఆర్థిక వృద్ధికి కృషి చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్‌కి భారత రత్న ఇవ్వాలి

### నగర మేయర్ కావటి, ఎమ్మెల్యే రామాంజనేయులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

నీతి నిజాయితీలతో 10 ఏళ్ల పాటు దేశ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా భారత దేశ ఆర్థిక వృద్ధికి విశేష కృషి చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ కి భారత రత్న పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం అందించాలని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు కోరారు. శనివారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు అధ్యక్షతన జరిగిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప సభలో మేయర్ కావటి శివ నాగ మనోహ నాయుడు, ప్రత్తిపాడు యం.యల్.ఎ బూర్ల రామాంజనేయులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భారత దేశం గర్వించదగిన మహోన్నత ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటని, వారి కుటుంబానికి గుంటూరు నగర పాలక సంస్థ ప్రజల తరుపున ప్రగాడ సానుభూతిని తెలియచేస్తున్నామన్నారు. పార్టీలకు రాజకీయాలకు అతీతంగా అందరి మన్ననలు పొందిన దేశ నేతల్లో మన్మోహన్ సింగ్, వాజ్ పేయి లు ముందు పీటిన ఉంటారన్నారు. ప్రపంచ దేశాలకు దీటుగా భారత దేశ ఆర్థిక వ్యవస్తను నిలబెట్టిన మన్మోహన్ సింగ్ ప్రజ్ఞాపాటవాలు సదా స్మరనీయమని అన్నారు.యం.యల్.ఏ మాట్లాడుతూ, యావత్ జాతి గర్వించదగిన నేత మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటన్నారు. చారిత్రాత్మక నిర్ణయాలతో భారత ఆర్థిక వ్యవస్తను గాడిలో పెట్టిన మేధా సంపన్నులని అన్నారు. అతి చిన్న వయసులో రాజకీయాలకు సంబంధం



లేకుండా ఆర్థిక మంత్రి బాధ్యతలను నాటి ప్రధాని పి.వి నరసింహారావు అప్పగించడమే మన్మోహన్ సింగ్ ప్రతిభాపాటవాలకు నిదర్శనమన్నారు.అదనపు కమీషనర్ మాట్లాడుతూ, ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించి, భారత ఆర్థిక వ్యవస్తకు నూతన ఉత్తేజం కలిగించారని కొనియాడారు. అనంతరం వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. తొలుత మేయర్, యం.యల్.ఎ, కార్పొరేటర్లు, అధికారులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, 2 నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించారు. సదరు కార్యక్రమంలో డిప్యూటి కమీషనర్ సి.హెచ్ శ్రీనివాస్, యస్.ఈ నాగామల్లెశ్వర రావు, సి.పి రాంబాబు, సి.యం.ఓ.హెచ్ డాక్టర్ శోభారాణి, కౌన్సిల్ సెక్రటరీ పి. శ్రీనివాసరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీల జనాభా, వివరాలపై సోషల్ ఆడిట్‌కు నిర్ణయం

### జిల్లా కలెక్టర్ కె.నాగలక్ష్మి వెల్లడి

**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీల జనాభా, వారి వివరాలపై సోషల్ ఆడిట్ నిర్వహించాలని నిర్ణయించినట్లుజిల్లా కలెక్టర్ కె. నాగలక్ష్మి. తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న యస్.సి. కులగణనవివరాలను ఈ నెల 26 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తారు. గుంటూరు జిల్లాలోని యస్.సి. పౌరు లకు వీటిపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే ఈనెల 26 నుంచి 31 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో సమర్పించాలి. తరువాత 2025 జనవరి 6 వరకు అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. సమగ్ర వివరాల సేకరణ అనంతరం 2025న జనవరి 10న కులగణన తుది వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తారు. ఈ మేరకు జిల్లా లకు రాష్ట్రప్రభుత్వం మార్గ దర్శకాలను విడుదల చేసింది. కులగణనపై మూడు దశల్లో తనిఖీలు ఉంటాయని, పేరు, ఆధార్ నంబర్, పుట్టిన తేదీ, వయస్సు, ఉపకులం,మరుగుదొడ్డి, తాగు సౌకర్యాలు, విద్యార్థం, వృత్తి, వ్యవసాయం వివరాలను సచివాలయాల్లో ప్రదర్శిస్తారు.

పౌరుల నుంచి వచ్చిన అభ్యంతరాలను సచివాలయంలో వి.ఆర్.ఒ. స్వీకరించి, వాటిని పరిశీలించి వివరాలనుమండల ఆర్.ఐ కి సమర్పిస్తారు. వీటిని మండల ఆర్.ఐ పునఃపరిశీలించి తహసీల్దార్ కు సిఫారసు చేస్తారని,అనంతరం తహసీల్దార్ వీ.ఆర్.ఓ, ఆర్.ఐ ల నివేదికను పోర్టల్‌లో పొందుపరుస్తారు. పొందుపరిచిన వివరాల్లోఖచ్చి తత్వాన్ని పెంపొందించేందుకు జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ సహాయ సాంఘిక సంక్షేమ అధికారులతో 50 మంది వివరాలను ర్యాండమ్ గా తనిఖీ చేస్తారు. ఈ సోషల్ ఆడిట్ ను కలెక్టర్, ఆర్డీ.ఓ. లు, జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమము , సాధికారత అధికారి సహకారంతో పర్యవేక్షిస్తారని, జిల్లా లోని యస్.సి, పౌరులందరూ ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

## అద్భుత ధారణతో ఛాంపియన్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు సాధించిన బాలకుటీర్ విద్యార్థిని

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

స్థానిక ఉషోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్, చేతన, చౌడవరం నందు 7వ తరగతి చదువుతున్న బుడిపూడి మౌనిక శ్రీ తన ధారణతో అందరిని ముగ్ధులను చేస్తూ 55 సెకెండ్లలో 65 దేశాలు వాటి చిహ్నలు చెప్పినందుకు ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ వారు సూపర్ మెమరీ గర్ల్ అని అలాగే 72 బహుమతులను 48 రికార్డులను సాధించినందుకు ఇంటర్ నేషనల్ స్టార్ అవార్డు బహుమతి లభించాయి. ఇందుకు గాను బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డా. మంగా దేవి అభినందిస్తూ ఇటువంటి నైపుణ్యాలతో పాటు గొప్ప వారి జీవిత గాథలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని, ప్రతి ఒక్క విద్యార్థి తాను అనుకున్న లక్ష్యాన్ని చేరేవరకు కృషి చేయడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా సహకార్యదర్శి జయశ్రీ ప్రతి ఒక్క విద్యార్థిలోను ఏదో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని దానిని సరైన రీతిలో





వెలికితీసినప్పుడే విద్యార్థి లక్ష్యాన్ని చేరుకోగలుగుతాడని తెలుపుతూ అభినందించారు.

సంస్థ సీ ఏ ఓ దుర్గా రఘురామ్, చేతన కార్యనిర్వహకురాలు మరుద్వతి, ప్రిన్సిపల్స్ యమ్. డి. నస్రీన్, వెంకటేశ్వర్లు, డీన్ లక్ష్మీ ప్రసన్న, అలాగే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

పండుగ వాతావరణంలో మాస్టర్స్ అథ్లెటిక్

## చాంపియన్ షిప్ పోటీలు

▸▸ ప్రారంభించిన - ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ 6వ మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిదిగా హాజరయ్యి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత పరుగు పోటీలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ పోటీలలో 92ఏళ్ల వయస్సు కలిగిన వృద్దుడు, వృద్దురాలు పోటీలలో పాల్గొనటం చూసి ఆశ్చర్యం వేసిందని, ఇటువంటి వారిని మనం ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొంటూ..వారిని శాలువాతో ఎమ్మెల్యే గళ్ళ మాధవి సత్కరించారు. సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ... వయస్సుకు రిటైర్మెంట్ లేదని, వయస్సు పైబడినా యువకుల్లా క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనడం హర్షదాయకమని ,నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తారన్నారు. సీనియర్ సిటిజన్లు హై జంపు, లాంగ్ జంపు పోటీల్లో పాల్గొన్న వారిని చూసి యువత స్ఫూర్తి పొందాలని కోరారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం కలిగి ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటారని అన్నారు.క్రీడా పోటీలను పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేసేందుకు, రెండు రోజులు ఏపీ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ లాల్ వజీర్ మరియు కమిటి సభ్యులు శ్రమిస్తూ క్రీడా పోటీల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేసారని ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్, యస్.విజయలక్ష్మి, షేక్ నజీర్, గుర్రం ప్రసాద్, కాలేషావలి,లక్ష్మి, చట్టు కోటేశ్వరరావు,భాషా,మాగ్బుల్,పాపారావు, నారాయణ,శివ రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## యర్రబాలెం పరిశ్రమల యజమానులకు, అద్దెదారులకు న్యాయం చేయాలి

▸▸ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రికి వినతి



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఈ-11 రహదారి మార్గానికి తమ అభ్యంతరం ఏమీ లేదని, అయితే పరిశ్రమల యజమాను లకు, అద్దెదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణకు మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం పారిశ్రామిక వాడకు చెందిన పలువురు యజమానులు, అద్దెదారులు విన్నవించారు. శనివారం యర్రబాలెం పరిశ్రమల యజమానులు, అద్దెదారులు మంత్రి నారాయణను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ-11 రహదారి వల్ల పలువురు పరిశ్రమల యజమానులు తమ పరిశ్రమలను కోల్పోయే ప్రమాదం ఉందని, కావున తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల యజమానులు, అద్దె దారులు మంత్రి నారాయణను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ- 11 రహదారి వంకరలకు అంగీకరించరని, యర్రబాలెం పరిశ్రమల యజమానులు, అద్దెదారులను సమావేశ పరిచి తగు న్యాయం చేస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యర్రబాలెం ఇండస్ట్రియల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బహుదూర్, కార్యదర్శి రామరాజు, షేక్ సలీమ్, రావెల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం నాయకులు



**ఈపూరు, మేజర్ న్యూస్**

పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు జన్మదిన వేడుకల్లో పాల్గొనీ శుభాకాంక్షలు తెలియజేసిన ఈపూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు.

## పంట పొలాల పరిశీలించిన నిశంకర



**ఈపూర్, మేజర్ న్యూస్**

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఈపూరు మండలం కొచ్చెర్ల గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న పొలాలను ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి నిశ్శంకరావు శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం గిట్టుబాటు ధర కు కొంటుందని, రైతులెవ్వరు అధైర్య పడద్దని త్వరలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని తడిసిన ప్రతి గింజని ప్రభుత్వం కొంటుందని ఇది రైతుల ప్రభుత్వమని అన్నారు. కార్యక్రమంలో ఈపూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు పొనపాల నరసయ్య, ఉపాధ్యక్షులు నిశ్శంకరావు అంకారావు, వేమా శ్రీనివాసరావు, గ్రామ జనసేన అధ్యక్షులు శీలం నరసింహారావు తో పాటు స్థానిక జనసేన నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బండ్ల మోటు పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన డి.ఎస్.పి






**బొల్లాపల్లి మేజర్ న్యూస్**

పల్నాడు జిల్లాలోని బండ్లమోటు పోలీస్ స్టేషన్ ను నరసరావుపేట సబ్-డివిజన్ DSP అయిన నాగేశ్వరరావు ది శనివారం సవత్సారంతం ఇన్స్పెక్షన్ చేసినారు. ఈ సందర్భముగా బండ్లమోటు పోలీస్ స్టేషన్ క్రైమ్ రికార్డ్స్ ను, కేసుల యొక్క CD ఫైల్స్ ను తనిఖీ చేసినారు. తదుపరి బండ్లమోటు పోలీస్ స్టేషన్ SI కి తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చినారు. తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోనే మొదటి సారిగా పల్నాడు జిల్లా SP అయిన K శ్రీనివాసరావు ప్రతిస్తాత్మకముగా ప్రవేశపెట్టిన "మీతో-మేము " కార్యక్రమములో బాగముగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన వర్టికల్ %ఎ% గురించి బొల్లాపల్లి మండలము లోని ప్రజలకు అవగాహనా కలిపించినారు. అందులో బాగముగా

1. ప్రజలు ఎవ్వరు కూడా OTP ఎవ్వరికి చెప్పవద్దని, గుర్తు తెలియని నెంబర్ ల నుండి వచ్చిన లింక్ లను ఓపెన్ చేయవద్దని, కొంత డబ్బు పెట్టుబడి పెడితే ఎక్కువ డబ్బు వస్తుంది అని చెప్పే వారి మాటలు నమ్మి డబ్బులు వేయవద్దని, మేము పోలీస్ స్టేషన్ నుండి లేక కోర్ట్ నుండి లేక సైబర్ పోలీస్ లము అని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వేయమని ఎవరైనా కాల్ చేస్తే మీరు వారికీ డబ్బులు వేయవద్దని మరియు దగ్గరలోని పోలీస్ స్టేషన్ లేక సైబర్ క్రైమ్ కాల్ సెంటర్ కు ఫోన్ చేసి తెలియజేయమని, ఒక వేల అలా చేయకుండా OTP షేర్ చేసినా లేక లింక్ ఓపెన్ చేసిన లేక డబ్బులు పెట్టుబడి పెట్టిన లేక బ్లాక్ మెయిల్ కు బయపడి డబ్బులు వేసిన తరువాత పరిస్తితిని వీడియో ల ద్వార చూపించినారు.

2. డ్రగ్స్, గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాలు వాడవద్దు అని, వాడితే జీవితాలు ఎలా నాశనం అవుతాయి అని విడియో ల ద్వార చూపించినారు.

3. ట్రాఫిక్ రూల్స్ పాటించమని, హెల్మెట్ లు వాడమని, అలాకాకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా హెల్మెట్ లేకుండా వెళ్ళడం వలన ఏ విధముగా ఆక్సిడెంట్ అయి ప్రాణాలు పోగొట్టుకున్నారో తదుపరి వారి కుటుంబ పరిస్టితులు ఎలా ఉన్నాయో వీడియోల ద్వార చూపించినారు.

4. అదేవిధముగా క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోకూడదు అని, అలా చేసుకున్న వారి పిల్లల మరియు బందువులు ఎలా భాదపడుతారో అన్న విడియో లు చూపించినారు.

అదేవిధముగా మండలములోని ఎవ్వరు కూడా అల్లర్లు చేయకుండా ఇతరులకు ఇబ్బంది కలగకుండా సామరస్యముతో కలిసి మెలసి ఉండాలని, ఎవ్వరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపై చట్ట ప్రకారం కటినమైన చర్యలు తీసుకుంటాము అని తెలియజేసినారు. మండలము లోని ప్రజలందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు.

## సజావుగా బీటెక్ పరీక్షలు

**ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్ :**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో బీటెక్ పరీక్షలు సజావుగా ప్రారంభమయ్యాయి. యూనివర్సిటీతో పాటు బాపట్ల, గుంటూరు కేంద్రాలలో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు అసౌకర్యాలు కలుగకుండ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పీజీ అండ్ ప్రొఫెషనల్ కోర్సుల సమన్వయకర్త ఆచార్య ఎం. సుబ్బారావు తెలిపారు. ఈ క్రమంలో ఆయన యూనివర్సిటీ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఎటువంటి మాస్ కాపీలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఇన్విజిలేటర్లకు, చీఫ్ సూపరిటెండెంట్ లకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు హాల్ టికెట్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు..



## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలి

### ▸▸ టిడిపి నేత కొర్రపాటి సురేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**పెదకాకాని, మేజర్ న్యూస్ :-**

పెదకాకాని లూథర్‌గిరి కాలనీలో అంబేడ్కర్ విగ్రహం వద్ద టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి శాలువా పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు లింగంగుంట సాల్మన్ రాజు (బుజ్జి), పొన్నూరు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి వెంకటేశ్వర్లు మండల టిడిపి నేతలు కోలాటపు మాణిక్యరావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు కొర్రపాటి చెన్నకేశవులు పేరు మీద స్కాలర్ షిప్‌లు పంపిణీ చేస్తూ టిడిపి పార్టీ బలోపేతానికి నిత్యం కృషి చేసే సేవాభావం మంచితనం సామాజిక స్పృహ కలిగిన నాయకత్వ లక్షణాలు కలిగిన సురేష్ అణగారిన వర్గాల అభ్యున్నతికి నూతన ఆలోచనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడమే కాక పలు సామాజిక అభివృద్ధికి కృషి చేస్తున్న యువ నాయకుడు కొర్రపాటి సురేష్‌కు రాబోయే రోజుల్లో ఉన్నత విజయాలు అందుకోవాలని, ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.కార్యక్రమంలో టిడిపి యువత నాయకులు లింగంగుంట అశోక్, పిల్లి చంద్ర సతీష్,అమిరె రమేష్,పంబా నూతన్ పాల్,చందు , రామారావు మణి,బేతం మనోజ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టారు.



# ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలి

- సమాజం బాగుంటేనే మనం బాగుంటాం
- మాతృభాష ఎంతో విలువైనది
- ఆధునిక కోర్సులతో పాటు సాంప్రదాయ కోర్సులకు యూనివర్సిటీలు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఏఎన్యూ పూర్వ విద్యార్థుల సంఘం సమావేశంలో భారత ప్రధాన మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ




ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్ :-

సమాజం సంతోషంగా ఉంటే మనం కూడా ఆనందమయ జీవితాన్ని గడుపుతామని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వి .రమణ అభిప్రాయపడ్డారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని పూర్వ విద్యార్థుల సంఘ సమావేశం శనివారం ఇక్కడి డైక్ మన్ ఆడిటోరియంలో జరిగింది. ఈ సమావేశానికి సంఘం డైరెక్టర్ ఆచార్య జి వి ఎస్ ఆర్. ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ ఎన్వి రమణ మాట్లాడుతూ సమాజంలో అల్లర్లు, గొడవలు, కొట్లాటలు ఉంటే మనందరం సుఖమైన జీవితాన్ని గడపలేమన్నారు. ధన సంపాదన ముఖ్యమైనా దానికన్నా సమాజ హితం కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాతృభాషకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎన్వి రమణ సూచించారు. మనలోని భావాలను మాతృభాష ద్వారా వ్యక్తపరిస్తే అందులో కనిపించే భావోద్వేగం సరైన క్రమంలో చెప్పగలుగుతామని చెప్పారు. నేటి రోజుల్లో అధికంగా వినియోగిస్తున్న సోషల్ మీడియా ద్వారా కూడా మన మాతృభాషలోనే కార్యకలాపాలు సాగిస్తే మాతృభాషకు పూర్వవైభవం తీసుకువచ్చిన వారిలా మిగులుతారని సూచించారు. దేశ విదేశాల్లో ఎక్కడ ఉన్నా మాతృభాషను మాత్రం మరువద్దని సూచించారు. అత్యున్నత స్థాయి ఉద్యోగాల వైపు పైనుంచి మీరు మాతృభాష తోపాటు ఇతర భాషను కూడా అభిమానించాలని సూచించారు. విశ్వవిద్యాలయాలు నేడు కోర్సులు పూర్తి కాగానే విద్యార్థులు ఉద్యోగాలతో బయటకు రావాలి అనే ఆలోచనతో ఇంజనీరింగ్ టెక్నాలజీ ,ఫార్మసీ వంటి ఆధునిక కోర్సులను అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు కానీ, సాంప్రదాయ కోర్సులు కూడా ఎంతో ముఖ్యమన్నారు. అందులో తెలుగు, సంస్కృతం, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ వంటి సాంప్రదాయ కోర్సులపై దృష్టి సారించాలని సూచించారు. మేము చదువుకునే రోజుల్లో అల్లర్లతో కూడిన ఆట పాటలు ఉంటాయి కానీ ర్యాగింగ్ లేదన్నారు రేకుల షెడ్యూల్లో తమకు తరగతులు జరిగేవని గుర్తు చేశారు. నేడు అన్ని వసతులు కల్పించబడ్డా యని అభినందించారు. ముఖ్యంగా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ఉండాలని ఆ నాయకత్వ లక్షణాలు వ్యక్తిగత హోదాని వ్యక్తిత్వాన్ని పెంపొందించేలా ఉండాలి కానీ ఇతరుల పట్ల, ఇతర వ్యాపకాల పట్ల ఉండకూడదని సూచించారు. విద్యార్థి నాయకులుగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తాము ఎక్కువ సమయం కేటాయించినట్లు గుర్తు చేశారు. అధ్యాపకులు తమతో స్నేహంగా సోదరభావంతో ఉండే వాళ్ళని అన్నారు. విద్యార్థి జీవితం ఎంతో మధురమైందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమ ముందున్న లక్ష్యాలను నెరవేర్చుకునే క్రమంలో కృషి పట్టుదల అంకిత భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో అత్యున్నత శిఖరాల వైపు పయనించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను డిగ్రీ పూర్తి కాగానే జర్నలిజం మీద ఆసక్తి ఉండటంతో ఈనాడు పత్రికలో విలేకరిగా పనిచేశానని పేర్కొన్నారు. ఆ రోజుల్లో జర్నలిజం అభివృద్ధికి ఎంతో గౌరవం ఉండేదని సూచించారు. వృత్తి పట్ల నిబద్ధత ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఆ తర్వాత న్యాయ శాస్త్ర విద్యను అభ్యసించి ఈ స్థాయికి ఎదిగినట్లు పేర్కొన్నారు. వార్త పత్రికల ద్వారా సమాజంలో ఏం జరుగుతుందో తెలుసుకునే జ్ఞానం పెరుగుతుందని మా తండ్రిగారు చెప్తూ ఉంటారని అందువలన ఎక్కువ శాతం పత్రికల వైపు నడిచే అలవాటు మాకు కలిగిందని పేర్కొన్నారు. ఇన్చార్జ్ వీసీ ఆచార్య కే. గంగాధర రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల సహకారం మరువలేనిది అన్నారు. యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది దేశ విదేశాల్లో సెటిల్ అయ్యారని అన్నారు. అలాగే అత్యున్నత స్థాయిలో నిలిచారని పేర్కొన్నారు. ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కె. రత్న షీలా మణి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం గడిచిన 48 సంవత్సరాలుగా దినదినాభివృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరు వారి వారి స్థాయిలో సహకారం అందించారని పేర్కొన్నారు. ఉన్నత శిఖరాల వైపు పయనించిన ఎందరో పూర్వ విద్యార్థులు వర్సిటీకి రావడం ఆనందంగా ఉందన్నారు. ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘ సమావేశాలు నిరంతరం కొనసాగేలా ప్రణాళికలు రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.

## మండలంలో రెవెన్యూ గ్రామ సదస్సులో 131 అర్జీలు



మాచవరం, మేజర్ న్యూస్

మాచవరం మేజర్ గ్రామపంచాయతీలోని సచివాలయంలో రెవిన్యూ గ్రామ సదస్సు సర్పంచ్ రాగిడి నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ క్షమారాణి మాట్లాడుతూ మాచవరం లో మూడు అర్జీలు రావడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ గ్రామ సదస్సులలో 131 అర్జీలు రావడం జరిగిందని ఆమె అన్నారు.ప్రతి ఒక్కరు సదస్సులను ఉపయోగించుకోవాలని ఆమె తెలిపారు. మండలంలో రీ సర్వే మళ్ళీ మొదలు పెట్టడం జరిగిందని ఆమె అన్నారు. రెవెన్యూ గ్రామసభలో వచ్చిన అర్జీలకు వెంటనే పరిష్కారం జరుగుతుందని ఆమె తెలిపారు. గంగిరెడ్డి పాలెం లో కూడా రెవెన్యూ గ్రామసభ మధ్యాహ్నం నిర్వహించారు. నాలుగు అర్జీలు రావడం జరిగిందని తాసిల్దార్ తెలిపారు..ఈ గ్రామ సభలో టిడిపి మండల మాజీ అధ్యక్షులు ఎడ్లపల్లి రామారావు, మండల సీనియర్ ఆర్యవైశ్య టిడిపి నాయకులు చిట్టిప్రోలు నరసింహారావు మండల సర్వేయర్ సాల్మన్ రాజు, ఆర్ ఐ కోటేశ్వరరావు, నీటి సంఘం డిసిసి మాజీ అధ్యక్షులు పుసులూరి రామయ్య , పంచాయతీ కార్యదర్శులు కోటేశ్వరరావు టి వెంకటేశ్వర్లు వీఆర్వో ఎం శ్రీలక్ష్మి, గురజాల నియోజకవర్గ మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా, రెవిన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయం




గుంటూరు, మేజర్ న్యూస్

వైద్య ఆరోగ్యశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక ప్రతిపాదనలకు సీఎం ఆమోదం తెలిపారు. ఇకపై 108, 104 సేవలకు సింగిల్ సర్వీస్ ప్రొవైడర్ ఉండనున్నారు. 190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 108 అంబులెన్స్ సిబ్బంది, డ్రైవర్లకు అదనంగా ఇకపై 4వేలు ఇవ్వనున్నారు.

అందుబాటులోకి కొత్తగా 58 మహాప్రస్థానం వాహనాలు రానున్నాయి. ప్రతి మండలంలో జన ఔషధి స్టోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్‌కు ప్రాధాన్యం ఇచ్చేలా వైద్య శాఖ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. వైద్య శాఖలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు, తీసుకురానున్న సంస్కరణలపై చర్చించారు. మంత్రి సత్య కుమార్‌తో పాటు, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## జనవరి 1నుంచి సదరం క్యాంపులు, సర్టిఫికెట్ల పంపిణీని తాత్కాలికంగా నిలిపివేత

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జనవరి ఒకటి నుంచి సదరం క్యాంపులు, సదరం సర్టిఫికెట్ల పంపిణీని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సెకండరీ హెల్త్ డైరెక్టర్ ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో వికలాంగ ధ్రువీకరణ పత్రాల తనిఖీల ప్రక్రియ పూర్తయ్యే వరకూ కొత్త వికలాంగ సర్టిఫికెట్ల జారీని నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీలు పూర్తైన తర్వాత సదరం సర్టిఫికెట్లు జారీచేస్తామన్నారు. సదరం సర్టిఫికెట్ల ఆధారంగా దివ్యాంగులకు ప్రభుత్వం పింఛన్ లు అందిస్తుంది.

- **సదరం సర్టిఫికెట్ పొందడం ఎలా?**

శారీరక వైకల్యం, మానసిక లోపాలు, దృష్టి వైకల్యంతో పాటు ఇతర లోపాలతో బాధపడే వారికి వైకల్యాన్ని నిర్ధారిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సదరం సర్టిఫికెట్ అందిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వివిధ నిబంధనల ప్రకారం ఈ సర్టిఫికెట్ అందిస్తుంటారు. యాక్సిడెంట్లలో అవయవాలు కోల్పోయిన వారికి ఆర్థో, అంధత్వం, వినికిడి, మానసిక రుగ్మతలతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం సదరం సర్టిఫికెట్ జారీ చేస్తుంది. సదరం సర్టిఫికెట్ వల్ల దివ్యాంగులు అనేక ప్రయోజనాలు పొందుతారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే పింఛన్, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్, ఆర్టీసీ బస్సులు, రైల్వే ప్రయాణాల ఛార్జీల్లో రాయితీలు, చిన్న తరహా పరిశ్రమ స్థాపనకు రుణాలు, సబ్సిడీ పొందేందుకు సదరం సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్యాంపులు నిర్వహిస్తూ ప్రభుత్వం దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు జారీ చేస్తుంది. ఇప్పటికీ వేలాది మంది దివ్యాంగులు ఈ సదరం సర్టిఫికెట్లు పొంది వివిధ పథకాల కింద లబ్ధి పొందుతున్నారు. వైకల్యాన్ని ధ్రువీకరణ సదరం సర్టిఫికెట్ కోసం గ్రామ, వార్డు సచివాల యాల్లో స్లాట్లు అందుబాటులో ఉంటాయి. అలాగే మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్‌చేసుకోవచ్చు. ఏపీ సదరం సర్టిఫికెట్ కోసం స్లాట్ బుక్‌చేయ దానికి అధికారిక వెబ్‌సైట్ https://sadarem.ap.gov.in/ SADAREMని సందర్శించాలి. పేరు, ఇంటి పేరు, పుట్టిన తేదీ, వయస్సు, లింగం, వివాహ స్థితి, కులం, మతం సహా విద్యార్హత, రేషన్ కార్డ్ నంబర్‌ను నమోదు చేయాలి.

# రాష్ట్రంలో విద్యుత్ చార్జీల భారానికి కారణం: జగన్మోహన్ రెడ్డి

## మాచర్లలో మారణ హోమానికి కారణం : పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్ :

నిన్న రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పార్టీ రాష్ట్రంలో కరెంటు చార్జీలు పెంపుదలపై రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడానికి ఒక మోసపూరితమైన, పెద్ద డ్రామాకు తెరలేపారు అని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ అన్నారు. మాచర్లలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆరు నెలలలో విచ్చలవిడిగా కరెంటు చార్జీలు పెంచాలని ఒక పెద్ద అబద్ధాన్ని ప్రజలను నమ్మించడానికి ప్రయత్నం చేస్తూ ఉన్నారు.. కానీ అసలు నగ్నసత్యం ఏంటి అంటే 2014 –2019 సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేవలం 4:50 రూపాయలకి ఒక యూనిట్ విద్యుత్తు నీ కొనుగోలు చేస్తే.. 2019–2024 సంవత్సరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు సంబంధిత బోర్డుకు అధిక చార్జీలు పెంచాలని లేఖ రాసి 8 రూపాయలు పెట్టి ఒక యూనిట్ విద్యుత్ నీ కొనుగోలు చేసి వాళ్ల జేబులు నింపుకోవటానికి, అధికంగా ప్రజలపై 46 వేల కోట్లని అప్పు చేసి,35000 కోట్లు బకాయిలు పెట్టి మా గవర్నమెంట్ లో నేనెందుకు కడతాను అని హుకుం జారీ చేసింది నువ్వు కాదా, ఒకసారి కాదు రెండుసార్లు కాదు ఏకంగా తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచి దుర్మార్గంగా ప్రజలను నుండి 32 వేల కోట్లు ముక్కు పిండి వసూలు చేసింది నువ్వు కదా.. కనీసం నిరుపేదల కుటుంబాల నుండి కూడా



98% కరెంటు చార్జీలు పెంచి కరెంటు మాకు వద్దు దేవుడు అనే విధంగా భయపెట్టింది నువ్వు కదా,, అంతే కాదు మిత్రులారా కనీసం కరెంటు డిస్కు లకి 2014 –19 లో %ా% గ్రేడ్లుగా ఉంటే,,2019 – 24 సంవత్సరంలో అది మైనస్ సీ గ్రేడ్ లోకి వెళ్లటం చాలా అవమానకరం అది నీ పరిపాలనని మార్కెట్ మాచర్ల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు ధ్వజమెత్తారు.. కరెంటు చార్జీలు పెంచింది నువ్వే, విద్యుత్ ఛార్జీలు పెంచమని సిఫార్సు లేఖ వ్రాసింది నువ్వే.. ధర్నా చేసేది కూడా నువ్వే.. ఇక నీ నాటకాలు ఆపకపోతే గత ఐదు సంవత్సరాలలో నష్టపోయిన ప్రతి ఒక్కరు కూడా మీ యొక్క వైసీపీ వారి ఇంటి ముందు ధర్నాలు చేయటానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నాము జాగ్రత్త అని హెచ్చరించారు. మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మా వైసీపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని మాచర్ల ఎమ్మెల్యే జలకంటి బ్రహ్మారెడ్డి పై అబద్దాలు చెప్పటం దెయ్యాలు వేదాలు వర్ణించినట్టుగా ఉన్నవి.సబ్ జైల్లో ఉన్న మీ వైసీపీ కార్యకర్తలు చాక్లెట్లు వలుసుకొని తింటాఉంటే పోలీసులు అరెస్టు చేసి సబ్ జైల్లో పెట్టలేదు.. మాచర్లలో జరిగిన మరణ హోమానికి, మాచర్ల అగ్నిగుండం కావడానికి, మాచర్లలో అక్రమాలు ,దందాలు, దౌర్జన్యాలు కి ప్రధానమైన సూత్రధారి జగన్మోహన్ రెడ్డి అయితే పాత్రదారి , దానికి ముఠామేస్త్రి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అని ఆ ముఠాలో నాయకులే ఈరోజు సబ్ జైల్లో ఉన్నదని మాచర్ల ప్రాంత ప్రజలతోపాటు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా తెలుసు. ఇంకో నిజమేంటంటే మా నాయకులు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి నియోజకవర్గ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లలో గాని, ఎమ్మార్వో ఆఫీస్ లో గానీ ,ఏ ప్రభుత్వ ఆఫీసులో గానీ వైసీపీ అయిన టిడిపి అయినా ప్రతి ఒక్కరు కూడా నా నియోజకవర్గంలో ఉన్న ప్రజలు వారికి తప్పకుండా పనిచేయాలని ముక్తకంఠంతో ఆర్డర్ వేయడం జరిగిన విషయం నీకు తప్ప ప్రతి ఒక్కరికి తెలుసు.. ఇలాంటి కవ్వింపు చర్యలకు, రెచ్చగొట్టే మాటలు మానుకోకపోతే భవిష్యత్తులో కూటమి నాయకులు తగిన బుద్ధి చెప్తామని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలే లుర్దు రాజు,ఆలేటి జయరాజు, పసుపులేటి రోహిత్ నాయుడు, ఆంజనేయులు, ఆలేటి మరియదాసు, జయరాం నాయక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు తెలుసుకోనున్న డిప్యూటీ సీఎం

- నెలకో జిల్లా చొప్పున పర్యటన

గుంటూరు, మేజర్ న్యూస్



ప్రజా పాలన అందిస్తామనే హామీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా రంగంలోకి దిగనున్నారు. కొత్త ఏడాది నుంచి జనం మధ్యకు వెళ్లి వారి ఇబ్బందులు తీసుకొనేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రతి నెల ఒక జిల్లాను ఎంచుకొని పర్యటిస్తారు. ఆ జిల్లాలో వెనుకబడిన, గ్రామీణ ప్రాంతాల్లో క్యాంపు చేసేలా ఏర్పాట్లు ఉండాలని తన కార్యాలయ అధికారులకి దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని సమస్యలు, ప్రజల స్థితిగతులు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రత్యక్షంగా పరిశీలిస్తారు. రోజంతా ప్రజలతో మమేకమవుతారు.

## స్కాలర్స్ విద్యార్థులు రక్తదాన శిబిరం

పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:



రక్తదాన శిబిరంలో స్కాలర్స్ విద్యార్థులు శనివారం పిడుగురాళ్ల పట్టణంలో జానపాడు రోడ్డు లోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం నందు రోటరీ క్లబ్ పిడుగురాళ్ల లైమ్ సిటీ వారు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానిక పిడుగురాళ్ల పట్టణంలోని కళ్యం టౌన్షిప్ నందుగల స్కాలర్స్ డిగ్రీ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు రక్తదానం చేయటము జరిగినది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ పిడుగురాళ్ల లైమ్ సిటీ అధ్యక్షులు గుండా అశోక్ , రోటరీ క్లబ్ సభ్యులు ప్రిన్సిపాల్ ఆవుల జనార్దన్ రావు ని దుశాలువా, మెమెంటో ఇచ్చి సత్కరించటం జరిగినది .ఈ రక్త దాన శిబిరంలో రక్తదానం చేసిన విద్యార్థినీ విద్యార్థులను రోటరీ క్లబ్ సభ్యులు, స్కాలర్స్ డిగ్రీ కాలేజీ అధ్యాపకులు సత్యం, ప్రవీణ్, శ్రీనివాస్ నాయక్, శ్రీనివాసరావు, స్కాలర్స్ డిగ్రీ కాలేజీ డైరెక్టర్స్ జి శ్రీనివాస్ రెడ్డి , ఎం జగదీష్ రెడ్డి అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యే పై నిప్పులు చెరిగిన టిడిపి మైనార్టీ నాయకులు : మోసిన్

మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :



విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై టిడిపి నాయకులు ఘాటుగా స్పందించారు. అందులో భాగంగా ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మోసిన్ మాట్లాడుతూ కరెంటు చార్జీల మీద పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందని, గత మీ ప్రభుత్వం లోనే కరెంటు చార్జీలు తొమ్మిది సార్లు పెంచారని, ప్రజల మీద అధిక భారాన్ని వేసింది మీ జగన్ ప్రభుత్వమే అని అన్నారు. గత ప్రభుత్వంలో మీరు ప్రజలకు న్యాయం చేసి ఉంటే ప్రజలు మీ పక్షాన ఉండే వారిని కానీ అన్ని విషయాలలో ప్రజలను మోసం చేశారని అందుకే మీ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపారని అన్నారు. తప్పుడు వాగ్దానం చేసి పెన్షన్ స్కీమును సంవత్సరానికి ?250 మీ ప్రభుత్వం పెంచితే మా అధినాయకుడు చంద్రబాబు నాయుడు డైరెక్ట్గా అధికారంలోకి రాగానే వృద్ధులకు 4000 వికలాంగులకు6000 పెన్షన్ ఇస్తున్న ఘనత టిడిపి ( కూటమి) ప్రభుత్వం ది అన్నారు. గత ప్రభుత్వంలో టిడిపి నాయకుల మీద 300 రౌడీ షీట్లు,100 అక్రమ కేసులు పెట్టిన ఘనత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అలాగే జెండా చెట్టు బజారులో మా మైనారిటీ నాయకులు 14 మంది మీద అక్రమ కేసులు పెట్టి మా ముస్లిం పండుగ పర్వదినాన మసీదు కి వెళ్లి ప్రార్థన కూడా చేసుకోనియ్యని ఘనత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ది అని అన్నారు. అలాగే మీ ప్రభుత్వంలో మాచర్ల నియోజకవర్గం లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని జరగాలన్న అప్లికేషన్ మీద మీ సంతకం ఉండాలి కానీ మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మీ పార్టీ మా పార్టీ అనే తారతమ్యం లేకుండా అందరూ నా నియోజకవర్గ ప్రజలే అనే నినాదంతో ముందుకు వెళుతున్నారు. మా అధినాయకుడు చంద్రబాబు నాయుడు, మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అభివృద్ధి,సంక్షేమం అనే మార్గంలో ఉన్నారు కాబట్టి వైసీపీ నాయకులు ప్రశాంతంగా సాధారణ ప్రజల్లాగా బయట తిరుగుతున్నారు.లేదంటే ఒక్క వైసీపీ నాయకుడు కూడా మాచర్ల లో ఉండే పరిస్థితి లేదు అని ఘాటుగా స్పందించారు.

## టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్

గుంటూరు మేజర్ న్యూస్ :

భారతదేశ మాజీ ప్రధాని ఆర్థిక సంస్కర్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ నివాళు లర్పించారు శనివారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలు డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశంలో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కర ణల వల్ల బలం పుంజుకుందని చెప్పారు. ఆయన హయాంలో హార్థిక మూలాలు బలపడ్డాయని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం సమాచార హక్కు చట్టం ఆహార భద్రత చట్టం అదేవిధంగా ఆధార్ తీసుకురావాలని ఆలోచన ఆయన ప్రవేశపెట్టినవేనని తెలిపారు. ఆర్.బి.ఐ గవర్నర్గా దేశ ఆర్థిక మంత్రిగా ప్రధాని మంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు నేటి తరానికి మన్మోహన్ సింగ్ ఆదర్శనీయులని తన ప్రగాఢ సంతాపంలో పేర్కొన్నారు.

## హెల్మెట్ వినియోగం పై పట్టణ ప్రజలకు అవగాహన



**తెనాలి, మేజర్ న్యూస్**

నిబంధనలకు లోబడి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాల బారి నుండి బయటపడ వచ్చని విధిగా ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ ధరించడం శ్రేయస్కర మని తెనాలి డిఎస్పీ బండి జనార్ధనరావు పేర్కొన్నారు. జిల్లాఎస్పీ సతీష్ కుమార్ సూచనల మేరకు హెల్మెట్ వినియోగం పై పట్టణ ప్రజలకు అవగాహన కార్యాచరణలో భాగంగా స్ధానిక వ్యవసాయమార్కెట్ యార్డ్ నుండి ఆర్టీసి బస్ డిపో వరకు, పట్టణ పోలీస్ శాఖ శనివారం నిర్వహించిన బైక్ ర్యాలీ ఆయన ప్రారంభించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది హెల్మెట్‌లు ధరించి, బైక్ ర్యాలీలో పాల్గొని ప్రయాణ సమయంలో విధిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయ పరిస్ధితులను అధిగమించే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ జనార్దన్‌రావు మాట్లాడుతూ ట్రాఫిక్ వారోత్స వాల్లో భాగంగా ఉన్నతాధికారుల సూచనల మేరకు పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించడం కోసమే అన్నారు. హెల్మెట్ వాడకం వల్ల కలిగే ప్రయోజ నాల గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా ద్విచక్ర వాహనాలు నడిపిన వారిపై ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జరిమానాలను విధించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో సీ.ఐ లు మల్లికార్జునరావు, రమేష్ బాబు, బెల్లం శ్రీనివాసరావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బొల్లాపల్లిలో కిశో రీ వికాస కార్యక్రమం నిర్వహణ



**బొల్లాపల్లి, మేజర్ న్యూస్**

సమాజంలో మహిళలను ఆదరించినప్పుడే అభివృద్ధి జరుగుతుందని ఈపూరు సిడిపిఓ అరుణ అన్నారు. మండల కేంద్రమైన బొల్లాపల్లి లో శనివారం కిసోరి వికాస కార్యక్రమం జరిగింది. ఏంటి మ్యారేజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ అరుణ మాట్లాడుతూ నిషేధించే విధానంపై మహిళలకు అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలని చెప్పారు. దీంతోపాటు బాలికల అక్రమ రవాణా ను. నిషేధించేందుకు అవలంబించాల్సిన మార్గాలను ఆమె వివరించారు. బాలల హక్కులు, మహిళల లైంగిక వేధింపుల పై కూడా ఆమె అవగాహన కల్పించారు. టెన్త్, ఇంటర్ చదువు పూర్తయిన వారికి, స్కూల్ డ్రాప్ అవుట్సులో బాల బాలికలకు ప్రత్యేక గ్రూపులు ఏర్పాటు చేసి వీరికి అవగాహన కల్పించాలని ఆమె చెప్పారు. గ్రూపు సభ్యులుగా మహిళా పోలీస్, ఏఎన్ఎం, స్కూల్ టీచర్స్ను, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ వర్కర్లు ఎంఈఓ లతో కూడిన బృందంతో వీరికి శిక్షణ ఇవ్వాలని కూడా ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో కిశోర బాల బాలికలు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## అయినవోలు పోలీస్ స్టేషన్ సందర్శించిన డీ ఎస్పీ

**నూజెండ్ల మేజర్ న్యూస్:**



డీఎస్పీ కే నాగేశ్వరరావు శనివారం అయినవోలు పోలీస్ స్టేషన్, వినుకొండ రూరల్ సర్కిల్ లో తనిఖీలు చేపట్టారు. ప్రతి సంవత్సరం పోలీస్ స్టేషన్ పని తీరును సమీక్షించడం మెరుగుపర చడం కోసం ఈ తనిఖీ నిర్వహి స్తారు. ఈ తనిఖీల లో భాగంగా స్టేషన్ నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ రికార్డులు, కేసుల ఫైలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# దీక్ష దక్షతలే విద్యార్థుల ప్రగతికి సోపానం

### మన్నవ మోహన కృష్ణ వెల్లడి

**గుంటూరు, మేజర్ న్యూస్**




గుంటూరు ఏ.టి అగ్రహారంలోని శ్రీ విజేత హై స్కూల్ 31వ వార్షికోత్సవ ఉత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మన్నవ మాట్లాడుతూ.. రాబోయే కొత్త సంవత్సరంలో నూతన లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి పట్టుదలతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని ఆయన విద్యార్థులకు




సూచించారు. ప్రతి విద్యార్థి కృషి, దీక్ష, పట్టుదలతో చదివి సబ్జెక్టులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు, కృషి చేస్తే సాధించలేనిది ఏమి ఉండదని మన్నవ అన్నారు. విద్యా విధానంపై. విద్యార్థులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంతి నారా చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తెస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యానికి, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా శ్రీ విజేత స్కూల్ ఛైర్మన్ శ్రీ హరి వ్యవహరించారు..

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ భూమిని పరిరక్షించాలని కోరుతూ

### తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన వామపక్ష పార్టీలు

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**

పిడుగురాళ్ల పట్నంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ భూమిని పరిరక్షించాలని కోరుతూ సిపిఐ ,సిపిఎం వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన రెవిన్యూ సదస్సులో మండల తహసిల్దార్ జి మధుబాబు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1982లో పిడుగురాళ్ల జూనియర్ కాలేజీ నిర్మాణం కోసం 9 ఎకరాల 54 సెంట్లు ప్రభుత్వం భూమిని కేటాయించిందని, ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ చెందిన పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని , నేడు ఆ భూమిలో కొంత భాగాన్ని కోర్టుకు, మరి కొంత భాగాన్ని క్రీడా వికాసానికి, ప్రభుత్వ ఆఫీసులకి కేటాయించిందని, మిగిలిన భూమి నిరుపయోగంగా ఉందని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని అది పోగా మిగతా కాలేజీకి భూమి మూడు ఎకరాల యాభై ఒక సెంటు ప్రస్తుత ఉందని, ఈ భూమిలో గత కొద్ది నెలల క్రితం ఆభూమి లో కొందరు కాలేజీ స్థలంలో మెటల్ రోడ్డు వేశారని, వేసి ఉన్నారని వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని,



ప్రస్తుతం డిగ్రీ కాలేజ్ ,హాస్టల్ వసతి నిర్మాణానికి ఐదు ఎకరాల భూమి అవసరం అవుతుందని ప్రభుత్వం ప్రపోజల్ పంపిందని ,కావున ప్రభుత్వం వెంటనే అక్రమార్కులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని డిగ్రీ కాలేజీ, హాస్టల్ నిర్మాణానికి మండల తహసిల్దార్ కృషి చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు, జె కృష్ణ నాయక్, ముక్కంటి ,సైదా, హుస్సేన్ వలి, దున్న ఎలమంద, నాగేశ్వరరావు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత అనుమానస్పద మృతి

**పెదకాకాని,మేజర్ న్యూస్ :**

పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత అనుమానస్పద మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని నంబూరు తెలుగు విజయ్ భాస్కర్ నగర్ తెలుగు బాప్టిస్ట్ చర్చి సమీపంకు చెందిన షేక్ మల్లిక (29), కారుమూరి ప్రేమ్ కుమార్‌ను ఏడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. రెండు సంవత్సరాలు ఉన్న రూహి పెంచు కుంటున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ టి పి. నారాయణస్వామి తెలిపారు. వివరాలను తెలియాల్సి ఉంది.



# ఆటో డ్రైవర్ల ముసుగులోని అసాంఘిక శక్తులను గుర్తిద్దాం

**ప్రతి ఆటో క్యూ ఆర్ కోడ్ కేటాయిస్తాం**

**ప్రమాదాలు నివారణ మనందరి బాధ్యత**

**ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ఏదో ఒక ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుందని, దీనికి ప్రధాన కారణం వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా రోడ్లపై వాహనాలు నిలపడమేనని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు.నగరంలోని పోలీస్ కళ్యాణమండపంలో గుంటూరు నగర ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనల పట్ల నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. రోడ్లపై వాహనాలను నిలిపే వారిలో ఎక్కువగా ఆటోల వారు ఉండడం గమనార్హం. సుమారు 20వేల ఆటోలు ఉన్న గుంటూరు నగరంలో ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోవడం వలన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, కొన్ని చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

సరైన నాయకత్వం, సరైన యూనియన్/ అసోసియేషన్, సరైన ఆటో స్టాండ్ లేకపోవడం వలన ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ఆటలను రోడ్లపై నిలుపుతూ ప్రయాణకులకు ఇబ్బంది కలిగిస్తూ ట్రాఫిక్ సమస్యలకు కారణం అవుతున్నారని పేర్కొన్నారు. నగరంలో ఉన్న ఆటో డ్రైవర్లు, ఓనర్లు అందరూ కలిసి మీ ప్రదేశంలో, మీకు అనువైన విధంగా ఆటో యూనియన్/అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని సరైన నాయకుడుని ఎంపిక చేసుకుని సరైన విధానంలో ఆటోలు నడిపినప్పుడే ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉంటాయని సూచించారు.



**ప్రతి ఆటో కి క్యూ ఆర్ కోడ్ కేటాయిస్తాం..**

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ సీటు వెనుక క్యూ ఆర్ కోడ్ తో ఆటోడ్రైవర్ వివరాలను పొందుపరిచిన అడ్రస్ కార్డు అంటించడం జరుగుతుందన్నారు.ఆటో డ్రైవర్ల ముసుగులో కొంతమంది అసాంఘిక చర్యకు పాల్పడుతున్నారు. వీరి వలన మీకు కూడా చెడ్డ పేరు వస్తుంది. ఇటువంటి వారికి ఆటోలను అద్దెకిచ్చే సమయంలో ఆటో ఓనర్లు వారి వివరాలు, లైసెన్సును తప్పకుండా పరిశీలించాలన్నారు. ఆ క్యూర్ కోడ్ ను స్కాన్ చేసినట్లయితే ఆటో డ్రైవర్ కి సంబంధించిన చిరునామా, లైసెన్సు, ఆధార్ కార్డు నెంబరు, ఫోన్ నెంబరు మొదలగు వివరాలు తెలుస్తాయన్నారు. గుంటూరు ఈస్ట్, వెస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధికి సంబంధించి ప్రతి ఒక్క ఆటోకు ఒక ప్రత్యేకమైన నంబర్ కేటాయిస్తామన్నారు. దీనివలన ఆటో వారు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించకపోయినా, ర్యాష్ డ్రైవింగ్ చేసిన,ఆటోలను ఉపయోగించి ఏవైనా చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడిన, ఎవరైనా ఆటోలు దొంగిలించినా సులభంగా కనిపెట్టవచ్చునని అందరూ సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అతను ఎస్పీ సుప్రియ మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి సుబ్బారావు ఈస్ట్ ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్, వెస్ట్ ట్రాఫిక్ సిఐ సింగయ్య ఎస్ఐలు సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## జగన్ అవినీతి వల్లే విద్యుత్ భారాలు

# రూ.1,29,000 కోట్లకు చేరాయి

**విద్యుత్ ఛార్జీల పెంపు పాపం జగన్ దే - ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ**

**గుంటూరు మేజర్ న్యూస్ :**

మాజీ సీఎం జగన్ అధికారంలో ఉన్న 2019- 24 సంవత్సరాలలో పది సార్లు నిర్హేతుకంగా విద్యుత్ చార్జీలు పెంచాడని. జగన్ యహంలో రెగ్యులేటరీ అథారిటీ ద్వారా పెంచిన చార్జీలే ఇప్పుడు అమలవుతున్నప్పటికీ సిగ్గు శరం లేకుండా ఇప్పుడు వాటికి వ్యతిరేకంగా ధర్నాకు దిగడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని సత్తెనపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి కన్నా లక్ష్మి నారాయణ ఆరోపించారు. 2014-19 మధ్య తెలుగుదేశ ప్రభుత్వం యూనిట్ విద్యుత్తును రూ. 4.70కి కొంటే, జగన్ 2019-24 మధ్య రూ. 7.61కి కొన్నాడని, ఆ భారాన్ని ఇప్పటివరకు జనం మోస్తూనే ఉన్నారన్నారు. తక్కువకే వచ్చే కరెంట్ ను ఎక్కువకు ఎందుకు కొన్నావ్? అని ధర్నా చేస్తున్న జగన్ ని జనం నిలదీయాలని పిలుపునిచ్చారు. ఐదేళ్ల అరాచక పాలనతో విద్యుత్ రంగాన్ని



సర్వనాశనం చేసిన జగన్ ఆరు నెలల్లోనే విద్యుత్ రంగం కోసం ధర్నాకి పిలుపు ఇవ్వడంపై జనం నవ్వుకుంటున్నారని ఏద్దేవా చేసారు.

**విద్యుత్ ఛార్జీల పెంపు పాపం జగన్ దే...**

2019లో టీడీపీ ప్రభుత్వం మిగులు విద్యుత్ను జగన్ రెడ్డి చేతిలో పెట్టడం జరిగింది. మిగులు విద్యుత్ పాలన ప్రారంభించి ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ వనరులున్న రాష్ట్రంలో నేడు ప్రధాన కారణం ముమ్మాటికి జగన్ రెడ్డి అవినీతి, కక్షసాధింపు విధానాలే కారణం. 5 ఏళ్లలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ. 32 వేల కోట్లు భారం మోపారు. జగన్ రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్లపై దాడిచేసి ధ్వంసం చేశారు.

చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వల్ల 7 వేల మెగావాట్లు తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కొల్పోవడం జరిగింది. అలా కాకుండా వారిని ప్రోత్సహించి ఉంటే వారి అనుభవంతో మరో 10 వేల మె.వా ప్లాంట్లను ఈపాటికే ఉత్పత్తిలోకి తెచ్చి ఉండేవారు.

ఎస్సీ, ఎస్టీ, కొన్ని బీసీ కులవృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నారని పేర్కొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి

# ఆర్థిక సాయం

**ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు, మేజర్ న్యూస్**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని గుజ్జనగుండ్లలో లూథరన్ చర్చి వద్ద గురువారం ఓ ఇంటిలో అగ్ని ప్రమాదం సంభవించి నష్టపోయిన బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం తన వంతు ఆర్థిక సహాయాన్ని,వారి కుటుంబ సభ్యులకు దుస్తులు, పిల్లలకు స్కూల్ బ్యాగ్ లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డుపై నిలిచిన బాధితులకు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశానని, ప్రభుత్వము తరపున నష్టపరిహారాన్ని త్వరగా వచ్చేలాగా చూస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామినిచ్చారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే స్పందించి, నేరుగా తమ ఇంటికి వచ్చి తమ కుటుంబానికి భరోసా ఇచ్చి,ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవికి తమ కుటుంబం రుణపడి ఉంటుందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమములో డివిజన్ అధ్యక్షులు సింగంశెట్టి వీరయ్య,ప్రభుదాస్,నిరీక్షణ రావు,గుంటుపల్లి శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.